క్లుప్తంగా

కనుల పండువగా రథోత్సవం



స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: శ్రీఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి నరసాపురం పట్టణంలో రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి రథంలో ఉంచారు. అనంతరం రథోత్సవాన్ని ఆలయ ఫౌండర్ ట్రస్టీ పుప్పాల ఆదినారాయణ, పుప్పాల వెంకట కృష్ణారావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రథాన్ని లాగడానికి పోటీపడ్డారు.

ఓటు వేయడాన్ని బాధ్యతగా గుర్తించాలి

నరసాపురం డీఎస్పీ శ్రీనివాస్



నరసాపురం : విద్యార్థులు ఓటు వేయడాన్ని బాధ్యతగా గుర్తించాలని నరసాపురం డీఎస్పీ జి.శ్రీనివాస్ సూచించారు. వైఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం, ఎన్నికల బాధ్యతలు అనే అంశంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు విధులు అప్పగిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పని చేసే అవకాశం గొప్పదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహిస్తే ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు పోస్టల్ బ్యాలెట్ కల్పించే వెసలుబాటు కూడా ఉందన్నారు. ముందు కచ్చితంగా ఓటు హక్కు వినియోగంపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకుని సమసమాజ నిర్మాతలుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సీఐ కేవీ స్వామి, కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

మొగల్తూరు: మొగల్తూరు మండలంలోని కేపీ పాలెం నార్త్, పేరుపాలెం నార్త్ సచివాలయ పరిధిలో పది మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు సోమవారం తెలిపారు. వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కేపీ పాలెం నార్త్ సచివాలయ పరిధిలో ముగ్గురు, పేరుపాలెం నార్త్ సచివాలయ పరిధిలో ఏడుగురు రాజీనామాలు చేశారని, దీంతో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరకు 63 మంది వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఆయన చెప్పారు.

నేడు కౌన్సిల్ సమావేశం

నరసాపురం: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. అజెండాలోని అంశాలతో పాటుగా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చిస్తామని, సభ్యులు విధిగా హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ బళ్ల సురేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుతాళ్లు వీసీబీ ఎరెక్షన్ పనుల నిమిత్తం నరసాపురం మండలంలోని తూర్పుతాళ్లు, పెదమైనవానిలంక, మోడి గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

పెనుగొండ: ఎన్నికల పోలీస్ పరిశీలకుడు శైలేష్ కుమార్ సిన్హా సోమవారం ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. పెనుగొండలోని 57, వడలిలోని 07, 08, 09, 10 రామన్నపాలెంలోని 24, 25 ఘటాల దిబ్బలోని 18, నడిపూడిలోని 80, ములపర్రులోని 74, దేవలోని 72 నెంబర్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐ నక్కా రజనీకుమార్, ఎస్సై ఎస్‌కే సుభానీ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

పెనుగొండ: ఎన్నికలు కీలక దశకు చేరుకొన్నాయని యంత్రాంగం విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి స్వామి నాయుడు అన్నారు. సోమవారం నియోజకవర్గంలో సహాయ రిటర్నింగ్ అధికారులతో పోలింగ్ స్టేషన్ల పరిస్థితిని సమీక్షించారు. నియోజకవర్గంలో నాలుగు మోడల్ పోలింగ్ కేంద్రాలతో పాటు, ఒకటి మహిళలకు, ఒకటి దివ్యాంగ ఓటర్ల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.



గోదావరి తీరంలో వేట బోట్లు



నరసాపురం తీరం..

చరిత్ర అమోఘం

- రాష్ట్ర చరిత్రలో నరసాపురం విశిష్ట స్థానం
- బ్రిటీష్ హయాంలో వ్యాపార కేంద్రంగా గుర్తింపు
- రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర

నరసాపురం :

గలగలా పారే గోదావరి... ఓ పక్క ఉవ్వెత్తున ఎగసిపడే సముద్ర కెరటాలు నరసాపురం నియోజకవర్గ ప్రత్యేకత. గోదావరి, సముద్ర తీర ప్రాంతం రెండు ఉన్న నియోజకవర్గం నరసాపురం ప్రసిద్ధి చెందింది.నరసాపురం నియోజకవర్గానికి తూర్పున గోదావరి, పడమర కృష్ణా జిల్లా, దక్షిణాల సముద్రం, ఉత్తరాన పాలకొల్లు నియోజకవర్గం ఉన్నాయి. నరసాపురం మున్సిపాలిటీ, నరసాపురం మండలం, మొగల్తూరు మండలాలు మాత్రమే నియోజకవర్గం పరధిలో ఉన్నాయి. మున్సిపాలిటీలో 31 వార్డులు, నరసాపురం మండలంలో 28 పంచాయతీలు, మొగల్తూరుమండలంలో 17 పంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్ర మొత్తంగా ఉన్న నియోజకవర్గాల్లో రెండోచిన్న నియోజకవర్గం ఇదే. 2004కు ముందు జరిగిన నియోజకవర్గ పునర్విభజనతో ఈ కొత్తరూపు సంతరించుకుంది. అంతకు ముందు యలమంచిలి మండలంలోని 18 గ్రామాలు నరసాపురం నియోజకవర్గంలోనే ఉండేవి. పునర్విభజనలో ఈ గ్రామాలను పాలకొల్లు నియోజకవర్గంలో కలిపారు. దీంతో చిన్న నియోజకవర్గంగా మారింది. నరసాపురం నియోజకవర్గం తొలి నుంచి ఉద్దండ రాజకీయ నాయకులను అందిస్తుంది. ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన అనేక మంది నాయకులు మంత్రులుగా రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిపారు. వశిష్ఠ గోదావరిని, బంగాళాఖాతం తీరాన్ని ఆనుకుని ఉన్న ఈ ప్రాంతం దిగ్గజాలైన నాయకులను రాష్ట్రానికి అందించింది. చారిత్రకంగా కూడా నరసాపురం ప్రాంతానికి పేరుంది.

అంతర్జాతీయ ఖ్యాతి

లేసు అల్లికలు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులతో నరసాపురం అంజర్జాతీయ ఖ్యాతిని ఆర్జించింది. చేనేత వస్త్రాల ఉత్పత్తిలోనూ పేరు గడించింది. అంతర్వేది లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం దగ్గరలో ఉండటంతో గతంలో ఈ ప్రాంతాన్ని నృశింహపురం అని పిలిచేవారని ప్రచారం ఉంది. కళలు, కలాకారులు, ఉద్దండులైన రాజకీయనేతలు, న్యాయకోవిదులు, స్వాతంత్ర్య సమరయోధులు ఇలా వర్ధిల్లడంతో నవరసపురం అని పిలిచేవారని కూడా చెపుతారు. నరసాపురం సర్వమతాల వారితో వర్ధిల్లుతోంది. ఇక్కడ 9 పేరున్న దర్గాలు ఉన్నాయి. దీంతో నొషాపూర్ అని కొంతకాలం పిలిచేవారని అదే కాలక్రమంలో నరసాపురంగా మారిందని చెబుతారు. ఇలా నరసాపురం పేరు రావడానికి అనేక కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఉమ్మడి మద్రాస్ రాష్టంలోనూ నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గంగా ఉండేది. నరసాపురం నియోజకవర్గం 1952లో ద్విసభ్య నియోజకరవ్గంఆ ఆవిర్భవించింది. 1955లో ద్విసభ్య నియోజకవర్గాలు రద్దవ్వడంతో ప్రస్తుత నియోజకవర్గం ఏర్పడింది.

చారిత్రక నేపథ్యం

స్వాతంత్ర్యానికి పూర్వం నరసాపురం డచ్‌వారి వ్యాపార కేంద్రంగా విలసిల్లింది. డచ్ హయాంలో ఇక్కడ ఓడల తయారీ కేంద్రం ఉండేది. 1886 ప్రాంతంలో లండన్‌లో కూడా నరసాపురం పేరు వినిపించేదని చెబుతారు. వలంటర్స్‌గా అప్పట్లో పిలిచే డచ్ వ్యాపారులు స్టీమర్ల ద్వారా గోదావరి రేవు వద్దకు వచ్చి బస చేసేవారు. దీనికి గుర్తుగా స్టీమర్‌రోడ్డు, గోదావరి వలందర్‌రేవు పేర్లు ఏర్పడ్డాయి. డచ్, బ్రిటీష్ కాలం నాటి భవనాలు ఈ ప్రాంత చరిత్రకు నేటికీ ఆనవాళ్లుగా నిలిచాయి.300 ఏళ్ల క్రితం నిర్మించిన మస్తాన్‌సాహెబ్ దర్గా, 200 ఏళ్ల క్రితం నిర్మించిన చర్చిలు, క్రీ.శ..1173లో నిర్మింతమైన మదన గోపాలస్వామి ఆలయం, దక్షణ భారతదేశంలోనే విశిష్టమైనదిగా ఎప్పుడో రామానుజాచార్యులు జీవించి ఉన్న కాలంలోనే నిర్మించిన ఎంబేరుమానార్ కోవెల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మొగల్తూరు రాజుల పాలనా వైభవానికి గీటునాయిగా మొగల్తూరు కోట, కోట బురుజుపై లక్కమేడ ఆనవాళ్లు నేటికీ ఉన్నాయి.

మంత్రులు ఖిల్లా...

ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఏకంగా నలుగురు నాయకులు మంత్రులుగా కీలక శాఖల్లో పని చేశారు. ఇక విభజన ఏపీలో శాసన మండలి చైర్మన్‌గా ఈ నియోజకవర్గానికి చెందిన ఎంఏ షరీఫ్ వ్యవహరించారు. 1955లో ఎమ్మెల్యేగా గెలుపొందిన గ్రంధి వెంకటరెడ్డి నాయుడు ఆంధ్రరాష్ట్ర తొలి కేబినెట్‌లో న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పరకాల శేషావతారం కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు నిర్వహించారు. 1983లో ఎమ్మెల్యేగా గెలిచిన చేగొండి హరరామజోగయ్యకు ఎన్‌టీఆర్ తన తొలి కేబినెట్‌లో గృహ నిర్మాణ శాఖకు మంత్రిగా నియమించారు. 1985లో జోగయ్యకు కీలకమైన హోంశాఖను ఎన్టీఆర్ కట్టబెట్టారు. 1994లో రెండోసారి ఎన్నికైన కొత్తపల్లి సుబ్బారాయుడుకు ఎన్టీఆర్ తన కేబినెట్‌లో జోగయ్య మాదిరిగానే గృహ నిర్మాణ శాఖను అప్పగించారు. 1999లో చంద్రబాబు కేబినెట్‌లో కొత్తపల్లి సుబ్బారాయుడు విద్యుత్ శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఏపీ విభజన తరువాత 2014 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న నరసాపురం నేత ఎంఏ షరీఫ్‌కు ఎమ్మెల్సీ పదివి ఇచ్చి శాసన మండలి చైర్మన్‌గా నియమించింది. 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముదునూరి ప్రసాదరాజు ప్రభుత్వ చీఫ్‌విప్‌గా కేబినెట్ హోదాలో కొనసాగుతున్నారు.

అన్ని పార్టీలకు ఆదరణ



గోదావరి పంటు ప్రయాణం

నరసాపురం నియోజకవర్గం 1952లో ద్విసభ్య నియోజకరవ్గంగా ఆవిర్భవించింది. జనరల్, రిజర్వ్‌డ్‌గా ఉన్న రెండు స్థానాల్లో తొలిసారి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు పడాల శ్యామ్‌సుందరం(రిజర్వ్‌డ్), భూపతిరాజు లక్ష్మీనర్సింరాజు(జనరల్) విజయం సాధించారు. మళ్లీ 1955లో ద్విసభ్య నియోజకవర్గాలు రద్దయ్యాయి. 1955 గ్రంధి వెంకటరెడ్డి నాయుడు కాంగ్రెస్ తరవున పోటీచేసి సీపీఐ అభ్యర్థి భూపతిరాజు లక్ష్మీనర్సింహం పై 8,535 మెజార్టీతో, 1962లో పరకాల శేషావతారం (కాంగ్రెస్) కేఎస్ రావు (సీపీఐ)పై 3781 మెజార్టీతో, 1967 ఆర్.సత్యనారాయణరాజు (సీపీఎం), పరకాల శేషావతారం (కాంగ్రెస్)5180 ఓట్ల మెజార్టీతో, 1972 పరకాల శేషావతారం (కాంగ్రెస్) ఆర్.సత్యనారాయణరాజు (సీపీఎం)పై 18695 ఓట్ల తేడాతో, 1978 పరకాల శేషావతారం (కాంగ్రెస్) నాచు శేషగిరిరావు(జనతా)పై 11834 ఓట్ల తేడాతో, 1981లో(ఉప ఎన్నిక) పరకాల కాళికాంబ(కాంగ్రెస్)కుంచనపల్లి నాగేశ్వరరావు(జనతా)పై 11020తేడాతో గెలిచారు. ఇక్కడ నుంచి టీడీపీ ఆవిర్భావంతో సీను మారింది. 1983లో చేగొండి హరరామజోగయ్య(టీడీపీ), పరకాల కాళికాంబ(కాంగ్రెస్)పై 23650 ఓట్లు తేడాతో 1985లో చేగొండి హరరామజోగయ్య(టీడీపీ) మేకం సూర్యనారాయణ(కాంగ్రెస్)పై 10789 ఓట్లతేడాతో గెలిచి హోమ్‌శాఖ మంత్రిగా పనిచేశారు. 1989లో కొత్తపల్లి సుబ్బారాయుడు(టీడీపీ) పోలిశెట్టి వాసుదేవరావు(కాంగ్రెస్)పై 13201 ఓట్ల తేడాతో, 1994 కొత్తపల్లి సుబ్బారాయుడు (టీడీపీ) పరకాల ప్రభాకర్ (కాంగ్రెస్)పై 15634 ఓట్ల తేడాతో 1996(ఉప ఎన్నిక)లో కొత్తపల్లి జానకీరామ్(టీడీపీ) పరకాల ప్రభాకర్(కాంగ్రెస్)పై 5213 ఓట్లతేడాతో, 1999లో కొత్తపల్లి సుబ్బారాయుడు(టీడీపీ) కలువుకొలను నాగతులసీరావు(కాంగ్రెస్) పై 34729 ఓట్ల భారీ మెజార్టీతోను, 2004 కొత్తపల్లి సుబ్బారాయుడు(టీడీపీ) ముదునూరి ప్రసాదరాజు (కాంగ్రెస్)పై1483తేడాతో గెలుపొందారు. 2009లో ముదునూరి ప్రసాదరాజు (కాంగ్రెస్) కొత్తపల్లి సుబ్బారాయుడు (పీఆర్‌పీ)పై 18520 మెజార్టీతో నెగ్గారు. మళ్లీ 2012 (ఉప ఎన్నిక)లో కొత్తపల్లి సుబ్బారాయుడు(కాంగ్రెస్)ముదునూరి ప్రసాదరాజు-(వైఎస్సార్‌సీపీ)పై 4,160 ఓట్ల తేడాతో నెగ్గారు. 2014లో బందారు మాధవ నాయుడు(టీడీపీ) కొత్తపల్లి సుబ్బారాయుడు-(వెఎస్సార్‌సీపీ) పై 18,740 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019లో ముదునూరి ప్రసాదరాజు(వైఎస్సార్‌సీపీ) బొమ్మిడి నాయకర్ (జనసేన)పై 6,350 మెజార్టీతో నెగ్గారు.

ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లల్లో
ఇళ్లస్థలాలు	7,509	156.35
పింఛన్లు	28854	705.43
జగనన్న అమ్మఒడి	27117	110.00
జగనన్న విద్యాదీవెన	6825	31.76
జగనన్న వసతిదీవెన	5182	18.00
వైఎస్సార్ ఆసరా (డ్వాక్రారుణమాఫీ)	11707	117.00
డ్వాక్రా సున్నా వడ్డీ రుణాలు	18028	24.00
వైఎస్సార్ రైతుభరోసా	23108	65.20
వైఎస్సార్ మత్స్యకార భరోసా	631	2.38
జగనన్నతోడు (10వేల రుణం)	2651	4.00
జగనన్న చేదోడు	3692	14.00
వైఎస్సార్ చేయూత	14774	71.50
వైఎస్సార్ కాపు నేస్తం	6332	65.69
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	500	1.42
వైఎస్సార్ వాహన మిత్ర	1837	2.17
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	3364	8.38
ఆరోగ్య ఆసరా (లక్షల్లో)	361	90.23
వైఎస్సార్ పంటల బీమా	1962	18.00
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1862	4.00
రైతులకు సున్నా వడ్డీ రుణాలు	6187	1.72
వైఎస్సార్ బీమా	197	1.67
నేతన్న నేస్తం	311	68,88,000
లానేస్తం (లక్షల్లో)	6	2.75
జగనన్న సంపూర్ణ గృహహక్కు	3901	2.00
అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు	1336	1.11
హౌసింగ్ రుణాలు(కేటిగిరి-2)	3137	46.85
వైఎస్సార్ కల్యాణమస్తు	97	1 కోటి
ఇతర పథకాలు		
జగనన్నతోడు	4244	4.74
జగనన్నగోరుముద్ద	503	34.13
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	28284	2.3
ఇళ్ల స్థలాలు(భూసేకరణ)	7811	108.56
వైఎస్సార్ కంటి వెలుగు	1918	4.57
విద్యార్థులకు ట్యాబ్‌లు	1573	2.28

మొత్తం లబ్ధిదారులు
2,48,931

ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) మొత్తం
రూ. **1438.37** కోట్లు

పరోక్ష నగదు బదిలీ (నాన్ డీబీటీ) మొత్తం
రూ. **455.43** కోట్లు

ఓటర్ల వివరాలు

	జనాభా	పురుషులు	మహిళలు
జనాభా	2,10,875	1,04,115	1,06,760
ఓటర్లు	1,65,566	75,255	75,922



ఊరూవాడా ప్రచార హోరు

నరసాపురం రూరల్: రానున్న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి ఓటెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం నరసాపురం మండలంలోని సరిపల్లి గ్రామంలో గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నామంటూ ప్రసాదరాజుకు మద్దుతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ధర్మం, అధర్మం మధ్య జరుగుతున్నాయన్నారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి మంచి చేసిన ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించాలన్నారు. అనంతరం ప్రసాదరాజు గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గమిడి మధుబాబు, చిన్నం వెంకట్రావు, మైలాబత్తుల కృష్ణంరాజు, కేదాసు శోభనరావు, సిర్రా చంద్రరావు, మాలాబత్తుల రాజకుమార్, వర్ధనపు ఏసురత్నం, మైలాబత్తుల సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

తూర్పుతాళ్లులో..

నరసాపురం రూరల్: నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోమారు గెలిపించాలని కోరుతూ సోమవారం ప్రసాదరాజు తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజు మండలంలోని తూర్పుతాళ్లు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు . రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించడానికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఆయన కోరారు.



సరిపల్లి గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు



పీచుపాలెంలో ప్రజలను ఓట్లు అడుగుతున్న శారదావాణి

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలి

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ముదునూరి సతీమణి శారదావాణి ప్రజలకు సూచించారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి సోమవారం పట్టణంలోని పీచుపాలెంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యుడు పీడీ రాజు, కనీసవేతనాల సలహామండలి చైర్‌పర్సన్ బర్రి లీల, బర్రి శంకరం, షేక్ బులిమస్తాన్, కౌన్సిలర్లు కావలి రామసీత, అడిదల శ్యామల, సోమరాజు దుర్గాభవానీ, ద్వారా భవానీ, మల్లాడి బుజ్జి, కోటిపల్లి దొరయ్య, కడలి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల స్లిప్పుల పంపిణీ ప్రారంభం

నరసాపురం: నరసాపురం నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, పట్టణంలోని అన్ని వార్డుల్లో ఓటర్ల స్లిప్పులు పంపిణీను సోమవారం నుంచి ప్రారంభించారు. గతంలో లేని విధంగా పోలింగ్‌కు రెండు వారాల ముందుగానే ఓటర్లు అందరికీ స్లిప్పుల పంపిణీ చేపట్టారు. ప్రత్యేక సిబ్బందిని నియమించి ఓటర్ల స్లిప్పులు పంపిణీ చేపట్టినట్టు నరసాపురం ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అచ్యుత్‌అంబరీష్ చెప్పారు. రెండు, మూడు రోజుల్లో స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని వివరించారు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)

Office mail : tpgadvt@gmail.com

క్లుప్తంగా

ఇన్వర్టర్ బహూకరణ

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండలం పూలపల్లి సంధ్యా మెరైన్ ఇండస్ట్రీ వారి ఆర్థిక సహకారంతో రూ.30వేలు విలువైన ఇన్వర్టర్‌ను సోమవారం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రభాకర్‌కి అందజేశారు. సంస్థ హెచ్‌ఆర్ జీవన్‌కుమార్, డా. వర్మ, అకౌంటెంట్ ఎ రాంబాబు, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయకుమారి పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

పెనుగొండ: ఆచంట మండలం కొడమంచిలిలో సోమవారం ఆర్యవైశ్య రామాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మూడున్నర దశాబ్దాలుగా ప్రతి ఏటా వేసవి కాలంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ పచ్చిగోళ్ల సత్యనారాయణ మూర్తి చలివేంద్రాన్ని ప్రారంభించగా, కొడమంచిలి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బాలనాగు శ్రీనివాస రావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాజ వెంకటేశ్వరరావు, కొల్లేపల్లి సాయిబాబా, కొల్లేపర వెంకన్నబాబు, కాజ రాజా, కొల్లేపర సత్యనారాయణ, కొత్త గుండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే అగ్నికుల క్షత్రియుల మద్దతు



దొడ్డిపట్లలో అగ్నికుల క్షత్రియుల మద్దతు కోరుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: గతంలో ఎన్నడూ లేని విధంగా అగ్నికుల క్షత్రియులు, మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అనుకూలంగా ఆ కుల సంఘాలన్నీ నిలుస్తాయని వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు చెప్పారు. సంఘ నాయకులంతా కలిసి సోమవారం దొడ్డిపట్ల, గంగడుపాలెం, లక్ష్మీపాలెం, యలమంచిలిలంక, కట్టుపాలెంలోని అగ్నికుల క్షత్రియ, మత్స్యకార కుటుంబాలను కలిసి వైఎస్సార్ సీపీకి మద్దతు కోరారు. పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)కి, నరసాపురం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయా సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టుపాలెం సర్పంచ్ పొన్నమండ నాగరాజు సంఘ నాయకులు పెనుమంగి సుబ్రహ్మణ్యం, కొల్లు మాధవరావు, పొన్నమండ ముత్యాలరావు, మోకా ప్రేమ్‌చంద్, జగతాడి గంగరాజు పాల్గొన్నారు.

బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి



బూత్ కమిటీలతోతో మాట్లాడుతున్న టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: బూత్ కమిటీ సభ్యులు సమర్థవంతంగా పనిచేసి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు కోరారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం మండల బూత్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ సీపీని పాలకొల్లులో గెలిపించాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ చింతలపూడి పరిశీలకులు గుణ్ణం నాగబాబు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, పార్టీ గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, వైస్‌ఎంపీపీ పడవల సునీల్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ రెడ్డిమాసు నాగేంద్ర, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, ఎంపీటీసీ చింతపల్లి సాయిబాబా, పార్టీ నాయకులు గుమ్మాపు సూర్యవరప్రసాద్, బొడ్డేటి సూర్యనారాయణ, పానుకుమట్ల వీరాస్వామి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

మొగల్తూరు: మొగల్తూరు మండలంలోని కేపీ పాలెం నార్త్, పేరుపాలెం నార్త్ సచివాలయ పరిధిలో పది మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు సోమవారం తెలిపారు. వ్యక్తిగత నిఘాతో వేదిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కేపీ పాలెం నార్త్ సచివాలయ పరిధిలో ముగ్గురు, పేరుపాలెం నార్త్ సచివాలయ పరిధిలో ఏడుగురు రాజీనామాలు చేశారని, దీంతో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరుకు 63 మంది వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఆయన చెప్పారు.

కనుల పండువగా రథోత్సవం

నరసాపురం రూరల్: శ్రీఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పట్టణంలో రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి రథంలో ఉంచారు. అనంతరం రథోత్సవాన్ని ఆలయ ఫౌండర్ ట్రస్టీ పుప్పాల ఆదినారాయణ, పుప్పాల వెంకట కృష్ణారావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



- పాలకొల్లుకు కేంద్రబిందువుగా క్షీరారామలింగేశ్వరుని ఆలయం
- చలనచిత్ర రంగంలో పాలకొల్లు ప్రముఖులు
- వందేళ్ల మున్సిపాలిటీగా రికార్డు
- విద్యార్థుల కోసం సత్రాల్లో అన్నదానం
- వైవిధ్యభరితంగా పాలకొల్లు రాజకీయం



క్షీరపురి.. చారిత్రక సిరి

పాలకొల్లు సెంట్రల్

పాలకొల్లు పట్టణాన్ని క్షీరారామం, క్షీరపురి, పాలకొలను, ఉపమన్యుపురం, దుగ్ధోపవనం అని పిలిచేవారు కాలానుగుణంగా పాలకొల్లుగా పిలుస్తున్నారు. ఈ పట్టణాన్ని క్రీ.శ 1415లో రెడ్డిరాజులు నిర్మించినట్లు ఒక శాసనం ద్వారా తెలుస్తుంది. 18వ శతాబ్దం వాడైన వెలివెల దేవన్న ఈ ఆలయ ప్రాకారాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ ప్రాంతాన్ని శాతవాహనులు, ఇక్ష్వాకు రాజులు, తూర్పు చాళుక్యులు, రెడ్డిరాజులు, వెలనాటి చోళులు, కాకతీయ, విజయనగర రాజులు, గోల్కొండ నవాబులు, మొగలాయి చక్రవర్తులు పాలించారని చరిత్రకారులు చెబుతున్నారు. 1605 నుంచి 1825 వరకూ డచ్చి వారి ఆధీనంలో ఉండేది. అయితే 1773లో ఈ ప్రాంతాన్ని బ్రిటిష్ వారు వశపరుచుకోవడంతో 1804 నుంచి 1825 వరకూ డచ్ వారు ఈ ప్రాంతాన్ని లీజుకు తీసుకుని వర్తక వాణిజ్యం చేశారు.

నియోజకవర్గ స్వరూపం

పాలకొల్లు నియోజకవర్గం 1955లో ఏర్పడింది. 1955లో 63, 1962లో 64వ నెంబర్ అసెంబ్లీ నియోజకవర్గంగా ఉండేవి. 1967 నుండి 2004 వరకూ 60వ నెంబర్‌గా, 2009 నుండి 2014 వరకూ 176 అసెంబ్లీ నెంబర్లుగా ఉండగా ప్రస్తుతం 57వ అసెంబ్లీ నియోజకవర్గంగా కొనసాగుతుంది. పాలకొల్లు నియోజకవర్గం గతంలో పాలకొల్లు పట్టణం, మండలం, వీరవాసరం మండలాలు ఉండేవి. అనంతరం జరిగిన నియోజకవర్గం పునర్విభజనలో పాలకొల్లు పట్టణం, పాలకొల్లు మండలం, యలమంచిలి మండలం, పోడూరు మండలంలో 8 గ్రామాలతో కలిపి నియోజకవర్గంగా విభజించారు.

రాజకీయపోరు ఆసక్తికరం

పాలకొల్లు రాజకీయాలు ఎప్పటికప్పుడు వైవిధ్యంగా ఆసక్తికరంగా ఉంటాయి. 1955లో దాసరి పెరుమాళ్లు (కాంగ్రెస్), 1962లో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (కాంగ్రెస్) పోలిశెట్టి శేషావతారంపై (సీపీఐ) గెలుపొందారు. 1967లో పోలిశెట్టి శేషావతారం (సీపీఐ) యూఎస్ రాజుపై (కాంగ్రెస్) గెలుపొందారు. 1972లో చేగొండి హరిరామజోగయ్య (కాంగ్రెస్) చోడిశెట్టి సూర్యారావుపై (ఇందిరా కాంగ్రెస్)పై గెలుపొందారు. 1978లో వర్థినీడి సత్యనారాయణ (కాంగ్రెస్ ఐ), చోటిశెట్టి సూర్యారావు (కాంగ్రెస్)పై గెలుపొందారు. 1983, 1985లో అల్లు వెంకట సత్యనారాయణ (టీడీపీ) వర్థినీడి సత్యనారాయణ (కాంగ్రెస్)పై గెలుపొందారు. 1989లో చేగొండి హరిరామజోగయ్య (కాంగ్రెస్), అల్లు వెంకట సత్యనారాయణ (టీడీపీ)పై గెలుపొందారు. 1994లో అల్లు వెంకట సత్యనారాయణ (టీడీపీ) చేగొండి హరిరామజోగయ్య (కాంగ్రెస్)పై గెలుపొందారు. 1999లో అల్లు వెంకట సత్యనారాయణ (టీడీపీ), మెంటే పద్మనాభం (కాంగ్రెస్)పై గెలుపొందారు. 2004లో డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి (టీడీపీ), గుణ్ణం నాగబాబు (కాంగ్రెస్)పై 12001 మెజారీతో గెలుపొందారు. 2009లో బంగారు ఉషారాణి (కాంగ్రెస్), కొణిదెల చిరంజీవి(ప్రజారాజ్యం)పై 5446 మెజార్టీతో గెలుపొందారు. 2014లో నిమ్మల రామానాయుడు (టీడీపీ) మేకా శేషుబాబు(వైఎస్సార్ సీపీ)పై 6196 మెజార్టీతో గెలుపొందారు. 2019లో నిమ్మల రామానాయుడు (టీడీపీ), డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి (వైఎస్సార్ సీపీ)పై 1850 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.



నియోజకవర్గ ప్రత్యేకతలు

- పంచారామ క్షేత్రాల్లో ఒకటైన పాలకొల్లు క్షీరపురి శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయం ఒకటి. క్రీ.శ 918 ప్రాంతంలో చాళుక్యభీముడు ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ 120 అడుగుల ఎత్తులో గాలిగోపురం, ఆలయ చరిత్రను తెలిపే విధంగా 73 నల్లరాతి స్థంబాలు. ఐదు ద్వారాలు, ఐదు నందులు, ఐదు అమ్మవార్లు, ఐదు గణపతులు, ఐదు వరుస ఆలయ శిఖరాలు, ఐదు మండపాలతో పంచాయతన ఆలయంగా ప్రసిద్ధి చెందింది. 11 ద్వారాల మధ్యలో స్వామి వారు కొలువై ఉంటారు. ప్రతి శ్రీరామనవమి వెళ్లిన మూడు రోజులకు క్షీరారామలింగేశ్వరస్వామిపై సూర్య కిరణాలు పడడం ఆనవాయితీగా వస్తుంది.
- పట్టణంలో నేటికి కొన్ని సత్రాల్లో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గమనార్హం. పూర్వం బాటసారులు, పేద విద్యార్థులు విద్య కోసం, వ్యాపార అవసరాల కోసం పట్టణానికి వచ్చే వారికి సత్రాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసేవారు. ఆ దాతృత్వాన్ని నేటికి కొన్ని సత్రాలు చాటుకుంటూనే ఉన్నాయి. పట్టణంలో రేపాక, బోళ్ల, క్షీరపురి అన్నదాన సమాజం, అద్దేపల్లి గంగరాజు, మన్యం జగ్గమ్మ, అత్యం సుబ్బయ్య సత్రాలు ఉన్నాయి.
- శత చిత్రాల దర్శకులు దాసరి నారాయణ రావు, కోడి రామకృష్ణలతో పాటు పినిశెట్టి శ్రీరామమూర్తి, రేలంగి నరసింహారావు, రవిరాజా పినిశెట్టి, ప్రశాంత్ వర్మ, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు, చేగొండి హరిరామజోగయ్య, ఆర్ట్ డైరెక్టర్ అద్దాల చంటి, నటులు అల్లు రామలింగయ్య, కోరాడ చలం, వంగా అప్పారావు, బందెల ఈశ్వరరావు వంటి నటీనటులు పాలకొల్లుకు గుర్తింపు తీసుకువచ్చారు. కర్నాటక విద్వాంసులు పద్మభూషణ్ నూకల చిన సత్యనారాయణ, పద్మశ్రీ మాండలిన్ శ్రీనివాస్‌లు క్షీరపురి వాసులే.
- ఉమ్మడి పశ్చిగోదావరి జిల్లాల్లో పాలకొల్లు పట్టణంలో రెండోది కావడం గమనార్హం. జిల్లాలో మొదటి మునిసిపాలిటీగా ఏలూరు ఏర్పడగా, 1920లో రెండవ మునిసిపాలిటీగా పాలకొల్లు పట్టణం ఏర్పాటు అయ్యింది. నాటి నుండి నేటి వరకూ 15 పర్యాయాలు 12 మంది అభ్యర్థులు మునిసిపల్ చైర్మన్లుగా కొనసాగారు.
- 22-9-1944లో పాలకొల్లును డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సందర్శించారు. స్వాతంత్రోద్యమ సమయంలో యలమంచిలి మండలం మట్లపాలెం గ్రామాన్ని మహాత్మా గాంధీ సందర్శించారు.

మొత్తం లబ్ధిదారులు
3,93,948
ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) మొత్తం రూ. 2,02,96,94,606
పరోక్ష నగదు బదిలీ (నాన్ డీబీటీ) మొత్తం రూ. 1,10,06,96,565

ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
జగనన్న అమ్మఒడి	28,115	71.08
జగనన్న వసతి దీవెన	12,046	12.40
జగనన్న విద్యా దీవెన	12,289	20.86
జగనన్న విదేశీ విద్యా దీవెన	32	0.10
వైఎస్సార్ రైతు భరోసా	27,287	56.68
సున్నా వడ్డీ పంట రుణాలు	15,180	5.05
ఉచిత పంట బీమా	9,112	8.07
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	7,921	5.81
వైఎస్సార్ మత్యకార భరోసా	216	1.08
వైఎస్సార్ సున్నా వడ్డీ	48,316	74.99
వైఎస్సార్ పింఛన్ కానుక	47,403	137.11
వైఎస్సార్ చేయూత	22,540	57.36
వైఎస్సార్ ఆసరా	54,640	72.63
వైఎస్సార్ బీమా	2,316	7.51
వైఎస్సార్ కాపు నేస్తం	5,255	11.59
వైఎస్సార్ నేతన్న నేస్తం	1,266	0.66
జగనన్న చేదోడు	2,721	9.26
వైఎస్సార్ లా నేస్తం	955	0.82
వైఎస్సార్ వాహన మిత్ర	1,665	6.35
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	1,411	4.45
అగ్రిగోల్డ్	413	0.23
అర్చకులు, ఇమామ్, పాస్టర్లు	861	1.58
ప్రత్యేక కోవిడ్ సాయం	27,873	2.94
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2,012	0.82
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	29,419	65.51
వైఎస్సార్ కల్యాణమస్తు	2,186	2.54
నాన్ డీబీటీ పథకాల లబ్ధి		
హౌసింగ్ లబ్ధిదారులు	2,634	28.53
జగనన్న తోడు	5,413	6.96
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	6,730	7.10
జగనన్న విద్యా కానుక	2,067	1.45

ఓటర్ల వివరాలు

జనాభా	పురుషులు	మహిళలు
2,73,126	95,079	98,293
ఓటర్లు 1,93,379	థర్డ్ జెండర్ 7	





వైఎస్సార్ సీపీ బైక్ ర్యాలీ సూపర్ సక్సెస్

పెనుగొండ: వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు ఉరకలెత్తే ఉత్సాహంతో కథం తొక్కారు. సోమవారం నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులు తూర్పుపాలెం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పోడూరు మండలం తూర్పుపాలెం, ఆచంట మండలం శేషమ్మ చెరువు, పెనుగొండ మండలంలోని వీరప్ప చెరువు, కొఠాలపర్రు, సోమరాజు చెరువు, తామరాడ మొగ, దేవ, ములపర్రు, నడిపూడి, ఇలపర్రు, సిద్ధాంతం, రామన్నపాలెం సెంటర్, వడలి, వెంకట్రామపురంల మీదుగా పెనుగొండ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. పెనుగొండ పురవీధుల్లో కార్యకర్తలు పోటేత్తడంతో కిక్కిరిసి పోయింది, వడలిలో ప్రధాన రహదారి పూర్తిగా ట్రాఫిక్ మయంగా మారింది. గ్రామాల్లో వందలాది మంది కార్యకర్తలు స్వాగతం పలుకుతూ నీరాజనం పలికారు. దీంతో ప్రతిపక్షం గుండెల్లో రైళ్ల పరిగెట్టాయి,



దేవలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



సిద్ధాంతంలో అభివాదం చేస్తున్న ఉమాబాల, శ్రీరంగనాథరాజు

హరతులు పడుతూ శ్రీరంగనాథరాజు, ఉమాబాలలకు జేజేలు పలికారు.

సీఎం జగన్ అంటే నమ్మకం

ప్రజల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పూర్తి నమ్మకం ఉందని నర్సాపురం పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులు అన్నారు. చంద్రబాబు అబద్ధపు హామీలను ఎవరూ నమ్మడం లేదన్నారు. గత ఎన్నికల్లో రూ.1.80 లక్షల కోట్లు రైతు రుణమాఫీ చేస్తానని అధికారం చేపట్టి చివరకూ కేవలం 10 శాతం కూడా రుణ మాఫీ చేయలేదని రైతన్నలు గ్రహించి చంద్రబాబు మోసాన్ని ఎండగడుతున్నారన్నారు. చివరకూ మహిళలను సైతం మోసం చేసిన వ్యక్తిగా చంద్రబాబు ఘన చరిత్ర సాధించారన్నారు. గ్రామాల్లో వైఎస్సార్ సీపీకి నీరాజనం పలుకుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, ఎంపీపీలు పూతినీడి వెంకటేశ్వరరావు, కేవీఎన్ నారాయణ రెడ్డి(వాసు), జడ్పీటీసీ పోడూరి గోవర్ధన, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు,డైరక్టర్లు మామిడిశెట్టి కృష్ణవేణి, బొక్కా అరుణ, పోతుమూడి రామచంద్రరావు, డీసీసీబీ డైరక్టరు కూనపరెడ్డి లక్ష్మయ్యనాయుడు(నానాజీ), సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

పెనుగొండ: ఎన్నికలు కీలక దశకు చేరుకొన్నాయని యంత్రాంగం విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి స్వామి నాయుడు అన్నారు. సోమవారం నియోజకవర్గంలో సహాయ రిటర్నింగ్ అధికారులతో పోలింగ్ స్టేషన్ల పరిస్థితిని సమీక్షించారు. నియోజకవర్గంలో నాలుగు మోడల్ పోలింగ్ కేంద్రాలతో పాటు, ఒకటి మహిళలకు, ఒకటి దివ్యాంగ ఓటర్ల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నాలుగు ఎంసీసీ బృందాలు నియమించామని, సీ విజిల్ యాప్‌కు వచ్చిన ఫిర్యాదుల్లో 37 పరిష్కరించామన్నారు. సువిధ యాప్‌లో 117 అనుమతులను పెట్టుకోగా 112కి అనుమతులు ఇచ్చామని ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లుకు అవగాహన కల్పించే విధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆచంట ఎంవీఆర్ గవర్నమెంట్ కళాశాల దగ్గర 20 బృందాలతో శిక్షణ, బ్యాలెట్ యూనిట్లతో బ్యాలెట్ పేపర్ అమర్చే ప్రక్రియ, సీలింగ్ ప్రక్రియ వీవీ ప్యాట్ సీలింగ్ ప్రక్రియ, మాక్ పోల్ నిర్వహణ విధానం అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఐపీశెట్టి, కె.లక్ష్మీ కల్యాణి, ఎంపీడీఓలు పి.పద్మజ, ఎస్.శ్రీనివాస దొర తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు అవగాహన ర్యాలీ

స్వీప్ నోడల్ అధికారి పి నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆచంట ఎంపీడీఓ కార్యాలయం నుంచి రామేశ్వర స్వామి సత్రం వరకూ ఐసీడీఎస్ వర్కర్లు, 18 ఏళ్ల దాటిన విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఓటు వేయడాన్ని బాధ్యతగా గుర్తించాలి

నరసాపురం : విద్యార్థులు ఓటు వేయడాన్ని బాధ్యతగా గుర్తించాలని నరసాపురం డీఎస్పీ జి.శ్రీనివాస్ సూచించారు. వైఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం, ఎన్నికల బాధ్యతలు అనే అంశంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు విధులు అప్పగిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పని చేసే అవకాశం గొప్పదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహిస్తే ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు పోస్టల్ బ్యాలెట్ కల్పించే వెసలుబాటు కూడా ఉందన్నారు. ముందు కచ్చితంగా ఓటు హక్కు వినియోగంపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకుని సమసమాజ నిర్మాతలుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సీఐ కేపీ స్వామి, కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ చేస్తే పలుకుతా... సమస్యలను పరిష్కరిస్తా

9, 12వ వార్డుల్లో గుడాల గోపి ఎన్నికల ప్రచారం

పాలకొల్లు అర్బన్: రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని కోరుతూ ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లులో సోమవారం ఉదయం 12వ వార్డులో, మధ్యాహ్నం నుంచి 9వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్ నెరవేర్చారని అన్నారు. పాలకొల్లు ప్రజలు వైఎస్సార్ సీపీకి విజయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని గోపి అన్నారు. ప్రచారంలో టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, పార్టీ చింతలపూడి పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, వార్డు ఇన్‌చార్జ్‌లు గాది ఆంజనేయులు, రుంకాని దుర్గారావు, పార్టీ నాయకులు చేగొండి సూర్యప్రకాష్, గుణ్ణం సర్వారావు, వీరా శ్రీనివాసరావు, అడబాల వెంకటరమణ, గుబ్బల రామకృష్ణ, గుణ్ణం సురేష్, పెదపాటి పెద్దిరాజు, మహిళా నాయకులు కర్రా జయసరిత, మద్దా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లులో ఇంటింటి ప్రచారంలో మహిళకు కరపత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాలకొల్లు డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com